# అభివృద్ధికి, అరాచకులకు మధ్యే పోటీ

- సమైక్య పాలనలో 60 ఏండ్లకు పైగా గోస పడ్డం
- బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా జనం
- ఎంతో మందికి అండగా సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే చీకట్లు తప్పవని జనం భయపడుతుండ్రు
- నిరంతర అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆరే మళ్లీ రావాలని ఆకాంక్షిస్తుండ్రు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు



సూర్యాపేట మండల కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 15 : ఉమ్మడి పాలనలో అరవయేండ్లకు పైగా పాలించి అన్ని విధాలుగా తెలంగాణ ప్రాంతాన్ని ఆగం చేసిన అరాచకులకు, 14 ఏండ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేండ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న నిరంతర అభివృద్ధి, సంక్షేమానికి మధ్యే పోటీ అని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సూర్యాపేట మండలం, ఆత్మకూర్ (ఎస్) మండలాల నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీకి చెందిన సుమారు 340 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారందరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014కు ముందు విపక్షాల పాలనలో ఎంతో గోస పడ్డామని.. నేడు బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా జీవిస్తున్నట్లు తెలిపారు. అందుకే ప్రజలంతా గులాబీ జెండాను గుండెల నిండా నింపుకుని అభిమానం చాటుతూ స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. యావత్ దేశంలోనే మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ సంచలనాత్మకంగా ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే అందరికీ కొండంత అండగా నిలిచాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రసాదించిన సూర్యాపేట జిల్లాలో పదేండ్లుగా అన్ని ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో ఎవరూ ఊహించని రీతిలో జరిగిన అభివృద్ధిని ప్రజలంతా ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసినంకనే ప్రజలందరి తలరాతలు మారాయని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని పాంతాల్లో లబ్ధిపొందని ఒక్క ఇల్లుందా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ తిరుగులేని పాలనతో విపక్షాల్లో వణుకు మొదలైందని అందుకే ఆయా పార్టీల నాయకులు దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్నట్లు చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో బడా నాయకులం అని చెప్పుకుంటున్న వారు గతంలో చేసిన రౌడీ రాజకీయాలను, సిండికేటు దందాలను ఇక్కడి ప్రజలెప్పటికీ మరిచిపోలేరన్నారు. నాడు ఏమాత్రం అభివృద్ధి చేయకపోగా నీరు పారాల్సిన కాల్వలు, చెరువులు ముళ్లకంపలతో దర్శనమిచ్చేవని.. దాంతో వ్యవసాయం సరిగ్గా సాగక భయానక వాతావరణంలో వలస వెళ్లిన ఘటనలు మార్చిపోగలమా అన్నారు. నేడు తాగు, సాగుకు పుష్కలంగా నీరందుతూ వాగులు, చెరువులు అలుగులు పోస్తుంటే.. నిరంతర విద్యుత్, రైతు బంధు, రైతు బీమాతో వ్యవసాయం పండుగలా చేసుకుంటూ రైతులతో పాటు అన్ని రంగాల ప్రజలు ధీమాగా జీవిస్తున్నట్లు చెప్పారు. అందుకే ప్రజలంతా బీఆర్ఎస్‌కు జై కొడుతూ గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ అభివృద్ధి నిరోధక పార్టీలేనని.. వాటికి ఓటేస్తే మళ్లీ తెలంగాణలో కారు చీకట్లు తప్పవని, కారు గుర్తుకు ఓటేస్తేనే తమ జీవితాల్లో మరింత వెలుగులు నిండుతాయని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఆత్మకూర్ (ఎస్) మండలం నంద్యాల గూడెంకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు తంగెళ్ల సైదిరెడ్డి తన అనుచరులతో పాటు బీజేపీకి చెందిన 250 మంది, అలాగే సూర్యాపేట మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరెగూడెం ఉప సర్పంచ్ తొట్ల నాగరాజు, వార్డు మెంబర్ బండ్ల భూషణంతో పాటు బీఎస్పీకి చెందిన 90 మంది మొత్తం 340 మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం, మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రామ్మూర్తియాదవ్, శ్రీనివాస్, చంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌నాయుడు, స్వాతీరాఘవరెడ్డి, తంగెళ్ల వీరారెడ్డి, మాలి అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, చింతలపాటి మధు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చడమే నిజమైన దైవత్వం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్ : ఆకలితో ఉన్న వారిని అక్కున చేర్చుకుని వారి కడుపు నింపడంలోనే నిజమైన దైవత్వం ఉంటుందని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, భక్తిశ్రద్ధలతో పాటు సేవాగుణం అలవరుచుకుని అలాంటివారికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని శబరినగర్‌లో గల అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద మాలదారులకు అన్న ప్రసాదాలు వడ్డించి వారితో కలిసి తిన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎదుటి వారి ఆకలి తీర్చడంలో ఎనలేని సంతృప్తి కలుగుతుందని చెప్పారు. అలాగే అన్ని రకాల మాలాదారులకు ప్రతి రోజూ అన్న ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్న శ్రీధర్మ శాస్త్ర సన్నిధి నిర్వాహకులకు, సహకరిస్తున్న దాతలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గండూరి ప్రకాశ్, డాక్టర్ రామ్మూర్తియాదవ్, మొరిశెట్టి శ్రీనివాస్, రాచకొండ కృష్ణ, మద్ది శ్రీనివాస్, అయ్యప్ప దీక్షదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చివ్వెంల : దురాజ్‌పల్లి ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

# కాంగ్రెస్ హయాం సూర్యాపేటకు శాపం

- బీఆర్ఎస్‌కు అండగా ఉండి అభివృద్ధిలో భాగస్వాములమవుదాం
- మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

చివ్వెంల, నవంబర్ 15 : కాంగ్రెస్ హయామే సూర్యాపేటకు శాపమని మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 5, 6 వార్డుల్లో, దురాజ్‌పల్లిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమె మాట్లాడారు. 2014కు ముందు సూర్యాపేట పట్టణం ఎలా ఉండేది, ఇప్పుడెలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. రెండుసార్లు బీఆర్ఎస్ గెలిస్తే ఇంత అభివృద్ధి జరిగిందంటే మళ్లీ గెలిస్తే ఇంకెంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. సూర్యాపేట అభివృద్ధి వెనుక జగదీశ్‌రెడ్డి కఠోర శ్రమ ఉన్నట్లు చెప్పారు. సూర్యాపేటను మెట్రో నగరంగా తీర్చిదిద్దడమే ఆయన సంకల్పమని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి జగదీశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ బాషా, జిల్లా నాయకులు రామగిరి నగేశ్, దుర్గం ప్రభాకర్ పాల్గొన్నారు.

### మంత్రి జగదీష్‌రెడ్డితోనే ప్రశాంత వాతావరణం

సూర్యాపేట రూరల్ : మంత్రి జగదీశ్‌రెడ్డి పాలనలోనే సూర్యాపేట నియోజక వర్గంలో ఎలాంటి ఘర్షణలకు చోటు ఇవ్వకుండా ప్రశాంతమైన వాతావరణం ఏర్పడి ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని రత్నపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : రత్నపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ భిక్షం

# ప్రజాస్వామ్యం బలోపేతానికి ఓటే ఆయుధం

- అదనపు కలెక్టర్ ప్రియాంక

బొడ్రాయిబజార్, నవంబర్ 15 : ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధమని సరైన పద్ధతిలో ఓటును ఉపయోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక అన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్‌వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. అవినీతి, అక్రమాలు లేని స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత కృషి చేయాలని ఓరారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో కీలకమేనన్నారు. ఎన్నికల్లో అక్రమాలను అడ్డుకోవడానికి సీ-విజిల్ మొబైల్ యాప్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫీల్డ్ పబ్లిసిటి అధికారి కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఈసీ తీసుకువచ్చిన వివిధ మొబైల్ యాప్ సేవలను వివరించి ఓటర్ హెల్ప్ లైన్ యాప్ విద్యార్థులతో డౌన్‌లోడ్ చేయించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఓటుపై చైతన్యపరుస్తూ పాడిన పాటలు ఎంతో ఆలోచింపజేశాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేషులు, తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీల, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లు పాల్గొన్నారు.



ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

## పంచాయతీ సెక్రటరీ సస్పెండ్

సూర్యాపేట, నవంబర్ 15 : ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధి మేళ్లచెర్వు మండలం నల్లబండగూడెం తనిఖీలో భాగంగా పోలింగ్ కేంద్రం నంబర్ 120/89లో సరైన వసతులు కల్పించకపోవడంతో సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచి (SARB), రెండవ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి కంప్యూటర్ ఎమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ - 500095. ఫోన్ : 040-24651352/325. ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

**(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క నెం.3) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, హైదరాబాద్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1.మెస్సర్స్ పరమేశ్వర ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీమతి బొడ్డు లక్ష్మీ, భర్త : బొడ్డు నాగయ్య, 2. శ్రీమతి బొడ్డు లక్ష్మీ, భర్త : బొడ్డు నాగయ్య, హామీదారులు: 1. శ్రీమతి బొడ్డు లక్ష్మీ, భర్త : బొడ్డు నాగయ్య, 2. శ్రీ బొడ్డు నాగయ్య, తండ్రి: శ్రీ సాయిలు, 3. శ్రీమతి బొడ్డు శ్రావణి, తండ్రి : శ్రీ బొడ్డు నాగయ్య, వీరందరి చిరునామా:** డి.నెం.1-6-141/10/ఎ5, ఎన్‌హెచ్-65, బైపాస్ రోడ్డు, విద్యా నగర్, సూర్యపేట - 508213 (తెలంగాణ రాష్ట్రం) వారు **తేది.26-01-2023** నాటికి చెల్లించవలసిన **రూ.66,83,660/-** (అక్షరాల అరవై ఆరు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల అరవై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా బ్యాంకుకు ఉన్న బకాయి చెల్లించవలసినదిగా రిజిష్టరు పోస్టు ద్వారా **తేది.27-01-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. ఆ నోటీసు బట్వాడా కాక మాకు తిరిగి వచ్చినది మరియు సెక్షన్ 13(2) ప్రకారం సదరు డిమాండ్ నోటీసు **తేది.22.04.2023న** స్థానిక దినపత్రికలలో ప్రచురించడం జరిగినది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు, 2002 నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.14-11-2023న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.14-11-2023** నాటికి **రూ.72,47,399/-** (అక్షరాల డెబ్బై రెండు లక్షల నలభై ఏడు వేల మూడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)+ వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తుల వివరములు**

**ఐటమ్ నెం.1 :-** సూర్యాపేట జిల్లా మరియు సూర్యాపేట మున్సిపల్ పరిధిలో, మాదారం రెవెన్యూ గ్రామం, బ్లాక్ నెం.6, వార్డు నెం.1, సర్వే నెం.288 లోని 242 చ॥గ॥లు లేదా 202.34 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యావత్తు ఆస్తి రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద తేది.13.05.2016న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.6559/2019 ప్రకారం శ్రీమతి బొడ్డు లక్ష్మీ, భర్త : శ్రీ బొడ్డు నాగయ్య గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** తమ్మారెడ్డి మురళీధర్ గారి స్థలం, **దక్షిణం :** ఎత్తు రాజారావు గారి స్థలం, **పడమర :** గుండా శ్రీనివాస్ గారి స్థలం, **ఉత్తరం :** బైపాస్ రోడ్డు (ఎన్‌హెచ్-65).

**ఐటమ్ నెం.2 :-** రంగారెడ్డి జిల్లా, తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధి, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తొర్రూరు గ్రామం, సర్వే నెం.373,374,375 మరియు 378 లోని 244 చ॥గ॥లు లేదా 204 చ॥మీ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.27 యొక్క ఈశాన్యంలో గల ఓపెన్ భూమి (ప్రస్తుతం జి+2తో అసంపూర్తిగా ఉన్న నివాస భవనం) యావత్తు ఆస్తి వనస్థలిపురం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.11179/2019 ప్రకారం శ్రీమతి బొడ్డు లక్ష్మీ, భర్త : శ్రీ బొడ్డు నాగయ్య గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.14, **దక్షిణం:** ప్లాట్ నెం.27 ఉత్తర భాగం యొక్క భాగం మరియు ప్లాట్ నెం.27 దక్షిణ భాగం, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.26.

**ఐటమ్ నెం.3 :-** రంగారెడ్డి జిల్లా (ప్రస్తుతం తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధి), అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తొర్రూరు గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.373,374,375 మరియు 378 లోని 400 చ॥గ॥లు లేదా 334.44 చ॥మీ॥ల మొత్తంలో (500 చ॥గ॥ల మొత్తంలో) 154 చ॥గ॥ల విస్తీర్ణం గల ఉత్తర భాగం యొక్క ఖాళీ భూమి (ప్రస్తుతం జి+2తో అసంపూర్తిగా ఉన్న నివాస భవనం)యావత్తు ఆస్తి వనస్థలిపురం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.6202/2018 ప్రకారం శ్రీమతి బొడ్డు శ్రావణి, తండ్రి : శ్రీ బొడ్డు నాగయ్య గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.14, **దక్షిణం :** ప్లాట్ నెం.27 దక్షిణ భాగం యొక్క భాగం, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.26.

**గమనిక: పైన తెలిపిన ఐటమ్ నెం.3 లోని 400 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 244 చ॥గ॥ల స్థలం అనగా డాక్యుమెంట్ నెం. 11179/2019 ప్రకారం పైన తెలిపిన ఐటమ్ నెం.2 శ్రీమతి బొడ్డు శ్రావణి గారు శ్రీమతి బొడ్డు లక్ష్మీ గారికి బహుమతిగా ఇచ్చినారు.**

**తేది: 14-11-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**